## లక్ష్యసాధనకై ప్రయాసపడువారెవరు?

**Key Term**

***πάντα τά εθνη***

***panta ta ethne* = ALL nations, tribes, peoples**

సంఘములో వున్న స్త్రీ పురుషులందరూ ప్రయాసపడాలి! అప్పుడే ప్రజలపట్ల దేవుని ముఖ్యోద్దేశము (ఆదికాండము 1:28) మరియు క్రీస్తు తన సంఘానికి చివరిసారిగా యిచ్చిన గొప్పఆజ్ఞ (మత్తయి 28:19-20) సంపూర్తిగా నెరవేర్చబడుతుంది. పిమ్మట మనము క్రీస్తు శరీరముగా లక్ష్యాన్ని సంపూర్ణము చేసి దేవుని సింహాసనము చుట్టూచేరి వేడుకను జరుపుకుంటాము.

"అటు తరువాత నేను చూడగా, ఇదిగో ప్రతి జనములోనుండియు
ప్రతి వంశములోనుండియు ప్రజలలోనుండియు, ఆయా భాషలు మాట్లాడువారిలో నుండియు వచ్చి,
యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము కనబడెను.
వారు తెల్లని వస్త్రములు ధరించు కొన్నవారై, ఖర్జూరపుమట్టలు చేత పట్టుకొని
సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్ల యెదుటను నిలువబడి సింహాసనాసీనుడైన మా దేవునికిని
గొఱ్ఱెపిల్లకును మా రక్షణకై స్తోత్రమని మహాశబ్దముతో ఎలుగెత్తి చెప్పిరి" (ప్రకటన 7:9-10)

ప్రతి జనములోనుండియు ప్రతి వంశములోనుండియు స్త్రీ పురుషులందరూ గొప్ప జనసమూహముగా వచ్చి "మా దేవా" అని గొప్ప శబ్దముతో ఎలుగెత్తి దేవుని స్తుతించిరి. అన్ని వంశాలవారు యేసును తమ సొంత ప్రభువుగా ఒప్పుకుంటారు. ఆయన రక్షణ సర్వజనులకు వ్యాప్తిచెందుతుంది.

**గీత దాటివేయబడింది**

నిత్య కుటుంబములో, సంఘము సమస్త జనులను చేరుకునే తన కార్యమును ముగించుకుంది. ఇప్పుడు లక్ష్యం ఛేదించబడి, ముగింపుగీతను దాటి పరుగును తుద ముట్టించింది. ముగింపుగీతను దాటకుండా ఎవరూ లక్ష్యాన్ని పూర్తిచేయలేరు. మనము పరుగుపందెములో లక్ష్యరహితులుగా పరుగెత్తుట యేసుకు ఇష్టములేదు. ఆయన మనకు లక్ష్యసాధనమునుగూర్చి దాని ముగింపునుగూర్చి శక్తివంతమైన మాటలను అందించాడు.